విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం: టీడీపీ

విశాలాంధ్ర-టీ.నరసాపురం: రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ విమర్శించారు. తెల్లెం పంచాయతీలో ఆదివారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గౌడ్ మాట్లాడుతూ జగన్ పాలనలో నిత్యవసర వస్తువులు, పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, ఆయిల్ పామ్ మొక్కలు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేశారు. యువతకు భవిష్యత్తు లేదని తెలిపారు. రోడ్లు పరిస్థితి అధ్వాన్నంగా వుందని ధ్వజమెత్తారు. రాష్ట్రం సర్వతోముఖాభి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అన్నారు. జయవరపు శ్రీరామ మూర్తి, బొంతు సత్యనారాయణ, ఆచంట సూర్యనారాయణ, కృపాకర్ రెడ్డి, బండి శ్రీనివాసరావు, శౌరి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తరపున ఎంపీగా పోటీ చేస్తా: మాగంటి బాబు



విశాలాంధ్ర-ఉంగుటూరు: టీడిపి తరఫున ఏలూరు ఎంపీగా పోటీ చేసి విజయం సాధిస్తానని మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) తెలిపారు. ఆదివారం ఉంగుటూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీలో టీడీపీకి ప్రజలలో మంచి ప్రజాధరణ ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పాతూరు విజయ్ కుమార్ స్వగ్రామంకు వచ్చిన మాగంటి బాబుకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రెడ్డి చందు, కడియాల రవిశంకర్, బండారు సింధు మధుబాబు,ఇమ్మని గంగాధర్ రావు, వడ్లమూడి మూర్తి రాజు, సందక శ్రీనివాస్, కొండ్రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భద్రకాళిని దర్శించుకున్న బాబు

మాగంటి బాబు ఉంగుటూరులో భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. భద్రకాళి సేవాదళ్ చైర్మన్ పాతూరు వంశీకృష్ణ మాగంటి బాబుకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

మల్లిపూడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు: పశువుల ఆసుపత్రి వెటర్నర్ లైవ్ స్టాక్ అధికారి మల్లిపూడి చిన్న బాబురావును ఆదివారం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సాయి రమేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల మల్లిపూడి డాక్టరేట్ అందుకున్నారు. పశువర్ధశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ నెహ్రూ బాబు, ఉప సంచాలకులు గోవిందరాజు, సిబ్బంది తదితరులు చిన్న బాబురావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.

అలరించిన రాజు బృందం విన్యాసాలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాజవరం గ్రామంలో అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో విన్యాసాల ప్రదర్శన నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామానికి చెందిన బుద్ధుల రాజు బృందం పలు విన్యాసాలు నిర్వహించారు. తొలుత రాష్ట్ర సర్పంచుల ఛాంబర్ ఉపాధ్యక్షులు , కోయిలగూడెం మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య విన్యాసాలను ప్రారంభించారు. గొర్రుపోతు ప్రదర్శన, 100 కేజీల రాళ్లు గాల్లోకి విసిరి భుజాల కాయడం, నీటి బిందెలను పళ్ళు తో పట్టుకుని లేపటం, వివిధ రకాల విన్యాసాలు అలరించాయి. రాజు బృందానికి రూ.10వేల నగదు, కాసు బంగారం బహుమానంగా అందించారు. ఏలేటి చిన్న తుక్కయ్య, తమిర్చి బ్రహ్మయ్య, ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, భీమడోలు వెంకట్రావు, తమిర్చి శ్రీను, రేలంగి రాజు, ఏడిదల యేసు రత్నం, కొడారి వెంకీలు, కోట్ర వెంకట సుబ్బారావు, తమిర్చి మీసాల వీరయ్య, రేలింగి నరసింహమూర్తి, ప్రత్తిపాటి వెంకటేష్, కొడారి శ్రీను, ఏలేటి రాజు, రేలంగి ఆంజనేయులు, తమిర్చి పండు, కళ్యాణ్, కాకర్లమూడి పవన్, యడ్లపల్లి సుంకరియ్యా , కొడారి వెంకట్రావు,కొడారి వంశీ, వీర్రాజు, యడ్లపల్లి శ్రీను, భీమడోలు శ్రీను, ప్రత్తిపాటి రోశయ్య, కొట్ర రాజు, పులపాకుల రామయ్య, ఎంట్రపాటి సూర్యచంద్రం,పులపాకుల కృష్ణ, తమిర్చి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్పందన ముందు తలొగ్గాలి

విశాలాంధ్ర - ఏలూరు : ప్రభుత్వంలో ఏ పదవిలో ఉన్న ప్రజాస్పందన ముందు తలవంచాలని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ జన్మదినోత్సవాన్ని స్థానిక బడేటి క్యాంపు కార్యాలయములో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల నుండి లోకేశ్ పాదయాత్రకు పూర్తిస్థాయి మద్దతు లభిస్తుందన్నారు. యువతకు ఉద్యోగ భద్రత, కల్పించడంలో టిడిపి అగ్రభాగాన ఉంటుందన్నారు. ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, నగర అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు వై సుజరరావు, పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్చక స్వాముల అభ్యున్నతికి కృషి

విశాలాంధ్ర , తాడేపల్లిగూడెం: గుడికి వచ్చే భక్తుడు దేవుడి తర్వాత కొలిచేది అర్చకుడినేనని అంతటి ప్రాశస్త్యం కలిగిన అర్చకులు తమ గౌరవాన్ని మరింత ఇనుమడింప చేసే విధంగా వ్యవహరించాలని అర్చకులు అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెంలోని మాగంటి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పరిధిలోని ఐదు జిల్లాలకు చెందిన అర్చకులకు అర్చక ట్రైనింగ్ అకాడమీ నిర్వహణలో ఆగమ శిక్షణ తరగతులు అవగాహన సదస్సు జరిగింది. దీనికి అకాడమీ డైరెక్టర్ రాజగోపాల చక్రవర్తి అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ అతి ప్రాచీనమైన సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో అర్చకుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు, రీజనల్ జాయింట్ కమిషనర్ ఎం వి సురేష్, ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు, పశ్చిమగోదావరి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ భద్రాజి, తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుబ్రహ్మణ్యం, కాకినాడ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఫులి నారాయణమూర్తి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, ఆగమ శాస్త్ర ఇన్చార్జ్ ఆత్రేయ బాబు, ఎం రాంబాబు, శాంతి బాబు, కిరణ్ ప్రసంగించారు.ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజన కుమార్ ఇంకా పలువురు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్లు ఆలయ ఈవోలు 5 జిల్లాలకు సంబంధించిన ఆగమార్చకులు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన అర్చకులకు మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా నాగబుజ్జి

విశాలాంధ్ర - గణపవరం: ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ఆదర్శ సామాజిక సేవ సంస్థ) అధ్యక్షులుగా రొక్కాల నాగ బుజ్జి నూతనముగా ఎంపికయ్యారు.ఆదివారం పిప్పరలో ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఎన్నుకున్నారు. రొక్కాల నాగ బుజ్జి మాట్లాడుతూ దేవుని కృపను బట్టి మంచి స్థాయిలో అభివృద్ధి చెందినట్లు , దేవునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షలు ఇవ్వండి: సీపీఐ

విశాలాంధ్ర - ఏలూరు : జగనన్న కాలనీల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలని సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సమితి సభ్యులు నాగం అచ్యుత్, శాఖ కార్యదర్శి బి.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం 27వ డివిజన్‌లో లబ్ధిదారులను కలిసి వారి నుండి సంతకాలను సేకరించారు. ఉప్పులూరి మాట్లాడుతూ, సీఎం జగన్ నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నామని చెప్పి జగనన్న కాలనీలను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వం రూ.1.80 లక్షలు కేటాయిస్తుందనీ, అదనంగా మరో రూ. 35 వేల రుణం మంజూరు చేస్తున్నారన్నారు. మొత్తంగా ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షల 15 వేలు అందజేస్తే ప్రస్తుతం పెరిగిన గృహ నిర్మాణ సామాగ్రితో ఎలా ఇంటిని నిర్మించుకుంటారని ప్రశ్నించారు. లబ్ధిదారులకు రూ.5 లక్షలను ఉచితంగా ఇచ్చి ఎన్నికలలోగా ఇళ్లను పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుని మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తెర్లాపు శ్రీను,అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, సమితి సభ్యులు భజంత్రీ శ్రీను, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కొండేటి బేబీ, బి.శ్రీదేవి, లంకా జయబాబు, శాయన బాలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం రద్దు చేస్తామనడం దారుణం

విశాలాంధ్ర - కామవరపుకోట : లబ్ధిదారులంతా తక్షణం ఇంటి నిర్మాణం చేపట్టకపోతే పట్టా రద్దుచేస్తామని ప్రభుత్వ పెద్దలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, కాలనీలో మౌలిక సదుపాయాలు లేకుండా ఇంటిని ఎలానిర్మిస్తారని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిపిఐ పోరుబాట కార్యక్రమం లో భాగంగా ఆదివారం కొత్తూరులో కరపత్రాలు పంపిణీ చేశారు. రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటున్న భూముల్లోకి వెళ్లి అధికార పార్టీ ప్రతినిధులు, అధికారులు సాగుదాలను బెదిరించి దౌర్జన్యంతో స్వాధీనం చేసుకుంటున్నారని అన్నారు. సీఎంకు పేదలపై నిజమైన ప్రేమ అభిమానం ఉంటే రంగారావు కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోడిగంటి సోమరాజు, నల్లమోతుల కృష్ణ, ఎన్నో సిటీ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి...

విశాలాంధ్ర - చింతలపూడి : జగనన్న కాలనీ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ బృందం ఎర్రగుంటపల్లి గ్రామంలో జగనన్న కాలనీ ఇళ్లను పరిశీలించింది. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురవయ్య సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్ మాట్లాడుతూ మెటీరియల్ ధరలు విపరీతంగా పెరిగి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ. 1 లక్ష80వేలు సరిపోక లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు.మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సీపీఐ చేపట్టిన పోరుబాట కరపత్రాలను పంపిణీ చేశారు .లబ్దిదారులచే సంతకాలు సేకరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు, సిపిఐ మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ పరీక్షకు 12,524 మంది హాజరు

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు 12,524 మంది అభ్యర్థులు హాజరయ్యారనీ, 1704 మంది గైర్హాజరు అయ్యారని ఏలూరు రేంజ్ ఐజి జి.బాలరాజు, ఎస్పి.రాహుల్‌దేవ్ శర్మ తెలిపారు. నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన 24 పరీక్షా కేంద్రాలను ఐజి పాలరాజు, ఎస్పి రాహుల్‌దేవ్ శర్మతో కలిసి తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, పరీక్షల నిర్వహణలో అన్ని రకాల చర్యలను సిబ్బంది తీసుకున్నారని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు వెళ్లడానికి ఆటో యూనియన్ ద్వారా మాట్లాడి తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ తనిఖీలలో ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్‌పి పైడేశ్వరరావు, జంగారెడ్డిగూడెం డిఎస్‌పి కె.వి.సత్యనారాయణ, ఎస్‌బి సిఐ రవికుమార్, 1,2,3వ పట్టణ సిఐ బి.ఆదిప్రసాద్, చంద్రశేఖర్, వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : భర్త ఉర్ల రామదాసు భార్య ఉర్ల శ్రీలత(40) తలపై కత్తిపీటతోకొట్టగా గాయాల పాలై జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు జీలుగుమిల్లి ఎస్ఐ వి చంద్రశేఖర్ తెలిపారు వీరికి 8 సంవత్సరాల పాప ఆరు సంవత్సరాల బాబు ఉన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

పుస్తక పఠనం మాకు ఇష్టం...

విశాలాంధ్ర - భీమడోలు : స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవటం మాకు ఇష్టం అనే కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. పాలకుడు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు చెందిన బాల బాలికలు పాల్గొని ఇష్టమైన పుస్తకాలను ఎంపిక చేసుకుని పుస్తక పఠనాన్ని గావించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తిని పెంచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించటం ఖాయమన్నారు. పలువురి పలువురి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

మార్నింగ్ వాకర్‌కు ప్రమాదం

విశాలాంధ్ర - భీమడోలు : సలాది సత్యనారాయణ (63సం.లు) ఆంధ్రాబ్యాంక్ లో పని చేసి మూడేళ్ల క్రితం రిటరైనారు. ఉదయపు నడక అలవాటు ఉండటంతో తెల్లవారుఝామున 5 గం. లకే నిద్ర లేచి, రోజూ భీమడోలు నుండి సూరప్పగూడెం వరకు వెళ్ళేవాడు. తెల్లవారుఝామున వ్యాయామంలో భాగంగా కొత్త హైవే లో నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుండి ఒక మోటార్ సైకిల్ ఢీ కొట్టడంతో బలమైన దెబ్బలు తగిలాయి. విషయం తెలుసుకున్న కుటుంబీకులు ఏలూరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఉంచి వైద్యం చేయిస్తున్నారు. కుటుబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖ ఉక్కును కాపాడుకుందాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విశాఖ ఉక్కును కాపాడుకుం దాం, బిజెపి ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందామని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈనెల 24న జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ ప్రధాన కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షను పార్టీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేయాలని, శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈనెల 27వ తేదీన విశాఖపట్నంలో ఉక్కు పరిశ్రమ కాపాడుకోవడం కోసం కార్మిక మహా గర్జనకు మద్దతుగా రెవెన్యూ డివిజనల్ ప్రధాన కార్యాలయాల వద్ద నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : కారు లో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సీబీ సీఐ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు ఆది వారం ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జీలుగుమిల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ మధ్యన గుర్తించినట్లు సీఐ తెలిపారు గోవా స్టేట్ కు చెందిన 4 మద్యం ఫుల్ బాటిల్ అక్క బత్తుల మధు సుధాకర్ పై కేసు నమోదు చేసి కారు ని సీజ్ చేసి జంగారెడ్డిగూడెం ఎస్సీబీ స్టేషన్ కి తరలించినట్లు ఆయన తెలిపారు.

'బొమ్మగాని' ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

విశాలాంధ్ర -భీమవరం: నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ పోరాట యోధుడిగా అనేక పోరాటాలు చేసిన గొప్ప పోరాటయోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు, అఖిల భారత గీత, పనివార్ల సంఘం మాజీ అధ్యక్షులు బొమ్మగాని ధర్మబిక్షం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పశ్చిమగోదావరి జిల్లా గీత పనివార్ల సంఘ కన్వీనర్ కడలి మృత్యుంజయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. ధర్మబిక్షం శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భీమవరంలో పశ్చిమగోదావరి జిల్లా గీత పనివార్ల సంఘ కన్వీనర్ కడలి మృత్యుంజయుడు అధ్యక్షతన జరిగాయి. తాడిత, పీడిత, కర్షక వర్గాలను, విద్యార్థులను కలుపుకొని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలోకి తీసుకువచ్చి అనేక పోరాటాలు చేశారని నాయకులు గుర్తుచేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఆకల రాము, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై ధర్మబిక్షం చిత్రపటానికి నివాళులర్పించారు.

23న వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని సి.ఎస్. టి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ,క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కే. స్లీవ జోజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 23 వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం రెండు గంటలనుండి పోటీలు జరుగుతా యని, 25వ తేదీ న బహుమతులు అందజేస్తామని తెలిపారు.

రైతు సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర - కలిదిండి: రైతాంగ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు తన్నీరు. నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ పరపతి సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తో కలిసి ఆయన శిలాఫలకం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కైకలూరులోని వైయస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్ లేఅవుట్ లబ్ధిదారులకు రూ 2 లక్షల చొప్పున కేడీసీసీ బ్యాంకు నుంచి అప్పుగా ఇచ్చినట్లు తెలిపారు. డిఎన్ఆర్ మాట్లాడుతూ రైతు బిడ్డ రైతు కష్టం తెలిసిన వ్యక్తి అయిన తన్నీరు నాగేశ్వరరావు సహకార వ్యవస్థకు మంచి పేరు తెచ్చారన్నారు. పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లాని. పార్థసారథి జడ్పిటిసి బొర్రా. సత్యవతి వైస్ ఎంపీపీలు కనకదుర్గా రాణి, నాగలక్ష్మి సంబూరి. శ్రీదేవి, హరికృష్ణ రాజు, గాదిరాజు. కిట్టు సభ్య కమిటీ సభ్యులు మారగాని. అర్జునరావు కరేటి. నాగబాబు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి ప్రజల ఐక్యతే కారణం

విశాలాంధ్ర ,ఉండి: యండగండి గ్రామ ప్రజల ఆదరాభిమానాలు పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ఆలయాల నిర్మాణం చేపట్టగలిగానని మాజీ మంత్రివర్యులు, ఎండగండి గ్రామానికి చెందిన ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు. గ్రామంలో శ్రీ రంగనాథరాజు సొంత నిధులు కోట్లాది రూపాయల వ్యయంతో శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం, దాని పక్కనే పెద్ద కళ్యాణమండపం నిర్మించి గ్రామస్తులకు అందించారు. చెరుకువాడ శ్రీరంగనాథరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. సుమారు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం చేశారు.

మిగులు ధాన్యపు వివరాలు ఆర్బీకేల్లో నమోదు చేయాలి

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలోని రైతులు ఖరీఫ్ పంటకు సంబంధించి అదనపు ధాన్యం సేకరణ విషయంలో రైతుల వద్ద ఇంకా మిగిలి ఉన్న ధాన్యం వివరాలను తమ దగ్గరలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి సమాచారం ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . అరుణ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోభూమి, సాగు విస్తీర్ణం, సేకరణకు సిద్ధంగా ఉన్న ధాన్యం పరిమాణం, తదితర అంశాలను యాప్ ద్వారా నమోదు చేసిన అనంతరం అదనపు ధాన్యంగా సేకరణగా పరిగణిస్తారన్నారు. ఇప్పటివరకు 3. 43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అదనపు ధాన్యం సేకరణను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వైట్ల వివేక్ మృతి బాధాకరం
సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల

విశాలాంధ్ర - ఆచంట : సీపీఐ నాయకుడు వైట్ల విద్యాధర్ కుమారుడు వివేక్ చౌదరి(25) ఆదివారం ఆచంట వేమవరంలోని తన స్వగృహంలో ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. వివేక్ మృతదేహంపై సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తండ్రి విద్యాధర్ మృతి చెంది నాలుగు నెలలు గడవక ముందే కుమారుడు కూడా చనిపోవడం బాధాకరమన్నారు. కోనాల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు వున్న వివేక్ అతి చిన్న వయస్సులోనే మృతి చెందడం దురదృష్టకరమన్నారు. వివేక్ కు తల్లి,సోదరి వున్నారు.

వివేక్‌కు సీపీఐ నేతల ఘననివాళి

వైట్ల వివేక్ (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర - ఆచంట : వైట్ల వివేక్ చౌదరి(25) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మృతుడి స్వగ్రామమైన ఆచంట వేమవరం విచ్చేసి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర -భీమవరం: వైట్ల వివేక్ చౌదరి ఆకస్మిక మృతి పట్ల పట్టణ సిపిఐ సమితి సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. పార్టీ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కిలారి మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీపతి, ఏలేటి ఆనంద్, ఆకల రాము, కిలారి శివ, ప్రసాద్, దుర్గారావు, బంగారు శివ నివాళులర్పించారు.

రూరల్ సమితి... వైట్ల వివేక్ చౌదరి మృతి పట్ల రూరల్ కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూరల్ నాయకులు నాగిడి శాంతమూర్తి, నాగిడి తులసీరావు, తిరుమాని కామేశ్వరరావు, తిరుమాని చంటి రాజు, ఛాన్ భాషా తదితరులు సంతాపం తెలిపారు.

'ఉక్కు' ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ ఏఐటీయుసి, సిపిఐ ఆధ్వర్యంలో నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిర్వహించే నిరసన దీక్షను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ కార్యాలయమైన అమర్ భవనంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, ఏఐటీయుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరిస్తాననడం సరైంది కాదన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

'స్వామినాథన్' సిఫారసులను అమలు చేయాలి

విశాలాంధ్ర - పెంటపాడు : మండల కేంద్రమైన పెంటపాడు లో ఆదివారం రైతు రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈనెల 26న సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు పిప్పర నుండి తాడేపల్లిగూడెం వరకు ట్రాక్టర్లు, మోటార్ సైకిల్ ర్యాలీ జయప్రదం చేయాలని రైతు రాజకీయ పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని, కౌలు రైతుల రుణమాఫీ రద్దు చెయ్యాలని, రైతుల మోటార్లకు మీటర్లు బిగింపు ప్రక్రియ ఆపాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని రైతు రాజకీయ పార్టీలు తీర్మానించాయి. సిపిఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, కొణతాల నాగరాజు, తెలుగు రైతు సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, టిడిపి మండల అధ్యక్షులు కిలపర్తి వెంకటరావు, సిపిఎం నాయకులు చింతకాయల బాబురావు, సిపిఎం పెంటపాడు మండల కార్యదర్శి చీర్ల పుల్లారెడ్డి, ఎస్ రంగారావు, ఒంకురు నాగేశ్వరరావు, కరక వెంకట్రావు, పొన్నగంటి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామరాజుకు పరామర్శ

విశాలాంధ్ర -ఉండి : ఎమ్మెల్యే మంతెన రామరాజు అనారోగ్య కారణంగా హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ నందు శస్త్ర చికిత్స చేయించుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ఆదివారం ఆయనను పరామర్శించారు. శివ రామరాజు మాట్లాడుతూరామరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

'ఇళ్ల'కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్ర అతిరాస కుల కార్పొరేషన్ చైర్మన్ గా రెండవసారి నియమితులైన ఇళ్ల భాస్కరరావును కొయ్యలగూడెం లో ఆయన నివాసం వద్ద వైసిపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరల జగన్ ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సమిష్టిగా కృషి చేయాలని ఆయన తెలిపారు. తనను రెండవసారి బిసి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రం అప్పుల ఊబిలోకి...

విశాలాంధ్ర - ఉండి : నియంత పాలనతో రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టేసిన జగన్ ప్రభుత్వానికి స్వస్తి పలకాలని నరసాపురం పార్లమెంటరీ కార్యనిర్వహణ కార్యదర్శి బురిడి రవిబాబు పిలుపునిచ్చారు. టిడిపి ఉండి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ పి అగ్రహారం గ్రామ పార్టీ అధ్యక్షులు దూసనపూడి రాంబాబు అధ్యక్షతన ఎస్ ఆర్ పి గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించి గ్రామం లో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి పార్టీ అందించిన అభిప్రాయ సేకరణ పత్రం ద్వారా వారి అభిప్రాయం సేకరించి చరవాణి నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,క్లస్టర్ ఇంచార్జ్ పేరిచర్ల కృష్ణంరాజు (బాలారాజు) నరసాపురం పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బురిడి రవిబాబు , టిడిపి మండల కార్యదర్శికిన్నెర వెంకన్న ,ముగ్గల్ల సత్తిబాబు, కాశీ , మూర్తి , వెంకటేశ్వరావు , గంగాధర్ , పవన్ , గోవర్ధన్ , బాలాజీ , ఏడుకొండలు , గోపి కిషోర్ , దొరబాబు యూనిట్, ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్ లు, గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



విశాలాంధ్ర - గణపవరం : పీఎంపీ అసోసియేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు పీఎంపీలు అందించాలని రాష్ట్ర పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు టి ప్రభాకరరావు అన్నారు. ఆదివారం గణపవరం పి.ఎం.పి అసోసియేషన్ యూనిట్ ఆధ్వర్యంలో విజయవాడ అసుర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు గణపవరం పి.ఎం.పి అసోసియేషన్ మండల అధ్యక్షుడు మండల సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు తోరాటి ప్రభాకర రావు, కార్యదర్శి వి బి టి రాజు పాల్గొని మాట్లాడారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఎం పి రాష్ట్ర మాజీ అధ్యక్షులు నిడమర్తి జయ సూర్య ,జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కే పరమేశ్వర్లు, యు శివ శ్రీనివాసరావు, అషూర్ హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ ఎస్ కే ఏ ఎస్ వల్లి, కె అప్పారావు, సిహెచ్ఎస్ ప్రభాకరరావు, కెటిఎమ్ సత్యనారాయణ (నాని), మస్తాన్ వలి, ఆర్ బాల బాలాజీ, పి మధు, తదితరులు పాల్గొన్నారు.

'మండలి' రేసులో మునికుమారి

విశాలాంధ్ర - అమలాపురం : శాసన మండలి పదవుల పందేరానికి రంగం సిద్ధం అవుతోంది. శాసనసభలో సంపూర్ణమైన బలమున్న వైఎస్ఆర్‌సిపి సునాయాసంగా మొత్తం స్థానాలు గెలవగలిగే బలముండటంతో దాదాపు పదవులన్నీ వైసీపీ వశం కావటం లాంఛనమే. ఈ ఏడాది మార్చి 29 నుండి మూడు దఫాలుగా 23 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 29న 14 స్థానాలు మే 1న ఏడు, జులై 20న రెండు ఎమ్మెల్సీ స్థానాలకి ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ఎమ్మెల్సీగా ఉన్న చిక్కాల రామచంద్రరావు పదవి కాలం ముగుస్తోంది.

శాసనమండలి ఏర్పడ్డాక ఉమ్మడి తూర్పుగోదావరి నుండి ఎస్సీలకు, ఎస్సీ మహిళకు మండలిలో ఏ రాజకీయ పార్టీ అవకాశం ఇవ్వలేదని ఈ సారి ఎస్సీ మహిళకు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకోవటంతో ఈ స్థానం కోసం జగన్‌కి అత్యంత నమ్మకాస్తురాలు రాజమహేంద్రవరం కందుకూరి వీరేశలింగం పంతులు స్థాపించిన హితకారినీ సమాజ చైర్మన్ కాశి బాలమునికుమారి పేరు బలంగా వినిపిస్తోంది. దీనిపై ఆమెను పలుకరించగా అంతా జగన్ దయ అని నేను పార్టీ కోసం క్రమశిక్షణగా పని చేయటం తప్ప మరేమీ కాదన్నారు. జగనన్న ఏబాధ్యత అప్పగించిన క్రమశిక్షణగా పనిచేస్తానని మునికుమారి చెప్పారు.

ఆంధ్ర పితామహుడు మాడపాటి జయంతి

విశాలాంధ్ర - చాగల్లు : దేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు సమాంతరంగా ఆంధ్ర ప్రాంతంలో కూడా పలు ఉద్యమాలు జరిగాయి.ఇందులో ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం కూడా ఉంది. ఎందరో నాయకులు వివిధ దశలలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. అటువంటి వారిలో ఆంధ్ర పితామహుడిగా పేరు పొందిన మాడపాటి హనుమంతరావు ఒకరు.ఆయన కృష్ణాజిల్లా నొక్కనూరు గ్రామంలో 1885 జనవరి 22న జన్మించారు. తెలంగాణాలో ఆంధ్రోద్యమానికి ఈయన మూల పురుషుడిగా ప్రసిద్ధి పొందారు. హనుమకొండలోని రాజరాజనరేంద్ర ఆంధ్ర గ్రంథాలయం, హైదరాబాద్ లోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం అభివృద్ధికై ఆయన విశేష కృషి చేశారు. ఆంధ్రజన సంఘము, ఆంధ్రమహాసభ, నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్ర సంఘం మొదలైన సంస్థలను స్థాపించి వార్షిక మహాషభలను, మహిళా సభలను నిర్వహించి తెలంగాణ ఆంధ్రులలో జాగృతిని, రాజకీయ చైతన్యాన్ని కలిగించారు. స్త్రీవిద్యని ప్రోత్సహించారు.నిమ్న వర్గాల అభ్యుదయానికై కృషిచేసారు. తెలంగాణా, ముషీర్ దక్కన్ పత్రికలకు సంపాదకీయాలు వ్రాశారు.బంకించంద్ర ఛటర్జీ వ్రాసిన ఆనంద్ మఠ్ అను ప్రసిద్ధ నవలను తెలుగులోనికి అనువదించారు. ఆయన బహుభాషా కోవిదుడు.హైదరాబాద్ నగర పురపాలక సంఘపు తొలి మేయర్ గా ఎన్నుకోబడ్డారు. ఆంధ్రప్రదేశ్ విధానమండలికి కూడా తొలి అధ్యక్షుడిగా పని చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 'డాక్టరేట్' మరియు భారతప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదులను ఇచ్చి సత్కరించాయి.1970 నవంబర్ 11న ఆయన తుదిశ్వాస విడిచారు. మాడపాటి హనుమంతరావు దూరదృష్టి, స్వార్థరాహిత్యం, క్రమశిక్షణ, నిర్వహణలో దక్షత వంటివి కలిగిన వ్యక్తి. అందరినీ కలుపుకుపోయే లక్షణం, ఉద్వేగం లేని స్వభావం వల్ల ఆయన అజాతశత్రువుగా నిలిచారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - తాళ్లపూడి : స్థానిక శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లైన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరం ద్వారా 15 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసేందుకై తీసుకు వెళుతున్నట్లు నిర్వాహకులు కొత్తపల్లి రవికుమార్ తెలిపారు. తాళ్లపూడి కేంద్రంగా ఉచితంగా నిత్యం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం 15 మందిని ఉచిత వైద్య శిబిరం కేంద్రం నుండి నిడదవోలు పంపినట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి మరొక రోజు కేటాయించి తీసుకెళ్తామన్నారు. తాళ్లపూడి లోనిత్యం నిర్వహించే విజన్ సెంటర్ నుండి ఉచితంగా పరీక్షలు పొందవచ్చని తెలిపారు.

బల్లల పండుగ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : రాజమండ్రి నగరంలోని శేషయ్య మెట్ట రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బల్లల పండుగ వేడుకకు ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి రజకుల ఆరాధ్యదైవం రాతిబల్లకు పూజలు నిర్వహించి, కొబ్బరి కాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - కరప : పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కరపలో ఘనంగా జరిగింది. 1994-95 బ్యాచ్కు చెందిన కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై ఈ వేడుకను అట్టహాసంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి కుటుంబ సభ్యులతో సహా పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా పరస్పరం సహకరించుకోవాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు తుమ్మలపల్లి మహేశ్వరరావు, కశిలింక రాజా, వాసంసెట్టి రాము, పేర్నీడి మూర్తి, అనిశెట్టి శ్రీను, సమనాసి గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా ఆవాల

విశాలాంధ్ర - సామర్లకోట : రెండోదప రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా సీఎం జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందని ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆవాల రాజేశ్వరి భర్త ఆవాల లక్ష్మీనారాయణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ విధేయుడుగా సామర్లకోట మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉంటూ ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తూ అనేక ప్రజా సమస్యలపై అనునిత్యం స్పందిస్తూ ఉంటూ పార్టీ కోసం అహర్నిశాల కష్టపడి పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు సంపాదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా పార్టీలోని రాష్ట్ర పార్టీలోనూ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నారు. దీనిలో భాగంగా పార్టీ ఇతను సేవలు గుర్తించి రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షులుగా నియమించింది కూడా అదేవిధంగా గతంలో బీసీ చైర్మన్ ఏర్పాటు చేసిన సమయంలో ఆవాలు లక్ష్మీనారాయణ భార్య అయిన ఆవాల రాజేశ్వరికి రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించింది. మళ్లీ రెండోసారి రాష్ట్ర అయ్యాక కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవకాశం కల్పించడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణను జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన నాయకులు పట్టణ ప్రజలు అభినందనలతో ముంచెత్తారు.

నేడు స్పందన

విశాలాంధ్ర - భీమవరం : పశ్చిమగోదావరి జిల్లాస్థాయి "స్పందన" కార్యక్రమము నరసాపురం మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం గం.10 నుంచి నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని డివిజనల్ , మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందన్నారు.జిల్లా అధికారులందరూ ఉదయం గం.10లకు నరసాపురం మున్సిపల్ కార్యాలయం లోవిధిగా హాజరుకావాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు ధరించి సామాజిక దూరం పాటించాలని పేర్కొన్నారు.

అనపర్తిలో రాజుకుంటున్న రాజకీయ వేడి!

అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల సమాయత్తం



విశాలాంధ్ర - అనపర్తి : రాజకీయ సంచలనానికి మారుపేరైన అనపర్తి లో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వైసిపి,టిడిపి నేతలు ఇప్పటి నుండే సమాయత్తమవుతున్నారు. దాదాపుగా పాత ప్రత్యర్థుల మధ్యే పోటీ ఖాయమని తేలిపోవడంతో అనపర్తిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఇదేమి ఖర్మ-మన రాష్ట్రానికి పేరుతో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజల్లోకి చొచ్చుకుపోతున్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా అధికార పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఒకరిపై మరొక్కరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో తాడో పేడో తేల్చుకోవడానికి సర్వం సిద్ధమవుతున్నారు. సుమారు రెండేళ్ళ క్రితం బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీ సమేతంగా సత్య ప్రమాణం చేయడంతో అది రాష్ట్రంలో ఒక సంచలనంగా మారింది.

అంతేకాక రాష్ట్రాన్ని రాజకీయపరంగా ఒక కుదుపు కుదిపింది. వందలాదిమంది పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తుతో సత్య ప్రమాణానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేని ఆలయం వద్దకు తీసుకుని వెళ్లడంతో అక్కడ ఏమవుతుందోనని అందరూ ఆత్రుతగా ఎదురు చూసిన సంఘటన నేటికీ నియోజకవర్గ ప్రజల గుండెల్లో గుర్తుండిపోవడం విశేషం. దీంతో ఎమ్మెల్యేకి మైలేజ్ పెరిగిందా? మాజీ ఎమ్మెల్యే కి మైలేజ్ పెరిగిందా అనేది నేటికీ క్వశ్చన్ మార్క్ ఐతే రామకృష్ణారెడ్డి కి మాత్రం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వద్ద మంచి పట్టు లభించిందని అందుకే రాష్ట్రస్థాయిలో పార్టీ ఉపాధ్యక్ష పదవి అప్ప చెప్పడం జరిగిందని టిడిపి నేతలు గర్వంగా చెబుతున్నారు. ఇదిలా ఉండగా నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎటువంటి తప్పు చేయలేదు కాబట్టే రామకృష్ణారెడ్డికి సత్య ప్రమాణానికి సవాల్ విసిరారని టిడిపి అధికారంలో ఉండగా ఆయన అవినీతికి అంతే లేదని వైసీపీ శ్రేణులు నేటికీ ఆరోపిస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం పదవి చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని దీంతో "అనపర్తి"లో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కే మళ్లీ వైసిపి సీటు రావడం, గెలవడం ఖాయం అంటూ వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తుండగా టిడిపి అధికారంలో ఉండగా రామకృష్ణారెడ్డి కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఎవరెన్ని కుట్రలు, పన్నాగాలు పన్నినా రాష్ట్రంలో టిడిపి విజయ దుందుభి మోగించడం రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టడం పక్కా అంటూ టిడిపి నేతలు ముందుకు దూసుకుపోతున్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపి రాజకీయ ప్రాబల్యం కోసం వైసిపి, టిడిపి నేతలు పోటాపోటీగా ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడంతో ఎన్నికలు ఇప్పుడే జరుగుతాయా అనే సందేహం కలుగుతుందని ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు.వైసిపి ఒకపక్క సంక్షేమ పథకాలు పేరుతో పథకాలు అమలు చేస్తున్న మరోపక్క ఏదో విధంగా ప్రజలపై పన్నుల భారం వేస్తూ ఇరకాటంలో పెడుతుందని కనీసం చెత్త, అక్రిడిటేషన్ ఉన్న విలేకరులను సైతం వదలకుండా టాక్స్ వసూలుకు పూనుకోవడం రాష్ట్రంలో సంచలనంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది వైసీపీకి తీవ్ర నష్టం కలిగించే అంశంగా జోరుగా ప్రచారం కొనసాగుతుంది. టిడిపికి కలిసివచ్చే అంశాల్లో ఇవి కూడా ఒకటిగా భావించవచ్చని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఏది ఏమైనప్పటికీ ఎప్పుడో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుండే "అనపర్తి"లో రాజకీయ వేడి మొదలు కావడంతో ఎన్నికలు దగ్గర పడేటప్పటికీ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉందని ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగుతుంది. ఒకరిపై మరొకరు వ్యక్తిగతంగా, రాజకీయపరంగా ఎన్ని ఆరోపణలు చేసుకున్నా ప్రజా తీర్పే తుది నిర్ణయమని చెప్పక తప్పదు.

వృద్ధుడి తరలింపునకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం తహశీల్దార్ కే స్లీవ జోజి స్థానిక ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న అనాధ వృద్ధుడిని ఆదివారం ఉదయం పరామర్శించారు.పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య వాహనంలో అనాధ వృద్ధుడిని తరలించడంతో స్థానికులు అడ్డుకుని ఆయన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్థానిక తహసీల్దార్ ద్వారా వృద్ధాశ్రమంలో చేర్పించాలని ఆదేశించడంతో ఆదివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడిని పరామర్శించి ఆయనకు నూతన వస్త్రాలను అందించారు.ఆరోగ్యం కుదుట పడిన తర్వాత స్థానిక సీతామహాలక్ష్మి వృద్ధాశ్రమంకు ఆయనను తరలించెందుకు వృద్ధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడారు.తహశీల్దార్ స్లీవ జోజీ తో పాటు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రమేష్ , సామాజిక కార్యకర్త ధనకుమార్,వృద్ధాశ్రమం ప్రతినిధి జయవరపు శేఖర్, తదితరులు ఉన్నారు.

మత గురువుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - లింగపాలెం : అయ్యపరాజుగూడెంలో ఆర్‌సిఎం సంస్థకు చెందిన మత గురువు చిట్టిబాబు బాధ్యతలు చేపట్టి పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆయనను విశ్వాసులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆర్‌సిఎం చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఈయన మాట్లాడుతూ పదేళ్ళుగా తనను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మత గురువుగా తనకు అప్పగించిన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముళ్ళపూడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర- ముసునూరు: ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంక టేష్ ఆదేశాల ప్రకారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా,పథక ం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడివొ జ.రాణీ.ఆదివారం మండలకేంద్రమైన ముసునూరులో సచివాలయం సిబ్బంది తో పాటు వాలంటీర్లతో కలిసి ఉదయం 6గంటలకే గ్రామంలోని పలువురుని కలిసి వేలుముద్ర వేయించుకుంటూ,ఈ సర్వే పూర్తి స్థాయిలో త్వర త్వరగా పూర్తి చేయాలంటూ మన మండల ం జిల్లాలోనే ప్రథమ స్థానంలో వుండాలని తమ లక్ష్యమని ఆమె తెలిపారు. ఈఓపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ,ఏఓ కూచిపూడి సాయిరాము వున్నారు.

నేడు బలివే ఆలయం వద్ద కో ఆర్డినేషన్ సమావేశం

విశాలాంధ్ర -ముసునూరు: మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని సోమవారం మండలంలోని బలివే గ్రామంలో వేంచేసిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సాయింత్రం 4గంటలకు ఆలయ ఇఓ టి.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించనున్నారు. హాశివరాత్రి ఉత్సవాల నుద్దేశించి మండలంలోని పలు శాఖాధికారులతో పాటు డివిజన్‌పరిధిలో వున్న పలుశాఖాధికారులతో కలిసి నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పర్యవేక్షణలో సమావేశం కలదని,కావున పైన పేర్కొన అధికారులు సమావేశమునకు హాజరుకావాలని ఇఓ తెలిపారు.

'యువగళం' విజయవంతం కావాలని ...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ బయ్యనగూడెం గ్రామంలో తెలుగు యువత నాయకులు పారేపల్లి నరేష్ ఆదివారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేద ప్రజల అభివృద్ధి, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికి ప్రజలతో పాటు ,ఆ ఏసుప్రభుని దీవెనలు కూడా ఉండాలని నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్ సి సెల్ నాయకుడు వరిగేటి చిన్న బి, మల్లిపూడి శంకర్ ,నారాయయుడు, వరప్రసాద్, శేష సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పాకలపాటికి పరామర్శ

విశాలాంధ్ర - కాత్రేనికోన : మాతృ వియోగంతో బాధపడుతున్న నడవపల్లి మాజీ ఎంపీటీసీ పాకలపాటి సత్య మాంబిక వర్మను నడవపల్లి స్వగృహంలో ఆదివారం ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకటసతీష్ కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాత్రేనికోన జడ్పీటిసి నేల కిషోర్, స్థానిక ఎంపీటీసీ అక్కల శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు నడింపల్లి సూరిబాబు, కాత్రేనికోన గ్రామ సర్పంచ్ గంటి వెంకటసుధాకర్, కుండలేశ్వరం సొసైటీ అధ్యక్షులు అక్కల శివరామకృష్ణ, స్థానిక సర్పంచ్ దోమ్మేటిపల్లవి వెంకటరావు, నడవపల్లి గ్రామకమిటీ అధ్యక్షులు మోకా శ్రీనివాస్, వడ్డీ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్ టీడీపీలోకి జంప్

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రముఖ న్యాయవాది 14వ వార్డు వైకాపా సీనియర్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి తెలుగుదేశం పార్టీలోనికి జంప్ అయ పట్టణంలో సంచలనం సృష్టించారు. ఈ సంఘటనతో మండలంలోని వైకాపాకు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లు రాజకీయ ప్రముఖులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా మండలంలో వైఎస్ఆర్ పార్టీకి నారాయణస్వామి నిర్ణయం గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది.

తెలుగుదేశం పార్టీ నాయకులు కే అచ్చం నాయుడు ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వరుపుల రాజా సమక్షంలో ఆదివారం మూదిని టిడిపి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ పత్తిపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.

ఎమ్మెల్యే కోలుకోవాలని సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర -ఉండి : నియోజకవర్గ శాసన సభ్యులు మంతెన రామరాజు ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ తిరిగి ప్రజల్లో, భగవంతుడు ఆశీస్సులుతో మమేకమవ్వాలని కోరుకుంటూ ఆదివారం ఉండి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో,4 మండలాల్లో పార్టీ నాయకులు, అనుబంధ కమిటీ లతో కలిసి పలు ఆలయాల్లో ను చర్చిలు లోను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. టిడిపి నాయకులు, బురిడి రవిబాబు, దూసినపూడి రాంబాబు మాట్లాడుతూ అందరికీ ఆప్తులు శ్రేయోభిలాషులు ప్రజల కష్టాలను తన కష్టంగా భావించిన ఎమ్మెల్యే మంతెన రామరాజు త్వరగా కోలుకోవాలని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆయన సేవలు ప్రజలకు అందించాలని ఉండి నియోజకవర్గంలోని 4 మండలాల్లో ఆలయాలు చర్చిలు లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నం శెట్టి హరి నాయుడు, మొగ్గల సత్యనారాయణ, పరిమి కాశి, కిన్నెర వెంకన్న, ఆరమిల్లి గంగాధర్ కుమార్, బడుగు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తిరిగి అధికారంలోకి రావడానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైయస్సార్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ తెలిపినట్లు అంగర పృథ్వీ గౌడ్ పేర్కొన్నారు. రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కు పి ఆర్వో గా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన అంగర పృధ్వి గౌడ్ ను నియమించినట్లు పృధ్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ, పీ ఏ కృష్ణమోహన్ అధికారికంగా ఆదివారం ప్రకటించారని , సంవత్సరం కాలం నుంచి రాజమండ్రిలో నివాసం ఉంటూ ఎంపీ భరత్ నిర్వహిస్తున్న గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పృధ్వి రూట్ మ్యాప్ నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నందున, తన కృషిని గుర్తించి ఎంపీ భరత్ తనను పిఆర్‌ఓ గా నియమించుకున్నట్లు పృధ్వి తెలిపారు.

ఇచ్చినమాట కోసం...

విశాలాంధ్ర -యలమంచిలి : మండలం ఏనుగువానిలంక గ్రామంలో చిన్నారులకు ఇంటిని నిర్మిస్తానంటూ ఇచ్చిన మాట కోసం స్వయంగా శ్రమిస్తున్నారు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు. ఆదివారం పాలకొల్లు ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ సారధ్యంలో సంఘ కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా రంగులు వేస్తున్నారు. ఎమ్మెల్యే కూడా బ్రష్ చేతపట్టి స్వయంగా ఇంటికి రంగులు వేశారు. భోజనాలు వడ్డించారు. దాదాపుగా ఇంటి నిర్మాణం పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు.

వెంకటాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి...

విశాలాంధ్ర - పాలకొల్లు : వెంకటాపురం గ్రామం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుని, నమోదు చేసుకున్నారు. పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఓటు బలమైన ఆయుధమని, రాబోయే ఎన్నికల్లో సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రజల సూచించారు. టిడిపి మండల కార్యదర్శి పాముల రజని కుమార్, గ్రామ ఇంచార్జి నెక్కంటి ఆది నారాయణ, కలిదిండి రామచంద్ర రాజు, కట్టా నాగేశ్వరావు, దొడ్డి బుల్లి అప్పారావు, పోలిశెట్టి లక్ష్మీపతి, చింతపల్లి శ్రీనివాసరావు, పోతులవిజయ కుమార్, దమ్మా వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కలిదిండి రామకృష్ణ రాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కలకత్తా కూలీలకు గిరాకీ

విశాలాంధ్ర - లింగపాలెం : కలకత్తా కూలీలకు లింగపాలెం మండలంలో గిరాకీగా ఉంది. ఈ ప్రాంతంలో దాళ్వా నాట్లు వేసేందుకు కలకత్తా రాష్ట్రం నుంచి కూలీలను రప్పిస్తున్నారు. మందికిపైగా కూలీలు పనుల కోసం ఈ ప్రాంతానికి వచ్చారు. ప్రతీరోజూ పది మంది కూలీలు దాదాపు ఐదు ఎకరాలలో దాళ్వా నాట్లు వేస్తున్నారు. దీనికిగాను ఎకరాకి 4 వేల 200 చొప్పున కూలి తీసుకుంటున్నారు. వీరి పనితీరు బాగుండటంతో రైతులు వీరిని ఎక్కువగా ఆశ్రయించడం జరుగుతుంది. గత సార్వా సీజన్‌లో నాట్లు వేసేందుకు వీరు రావడం జరిగింది. ఇప్పుడు దాళ్వా సీజన్‌లో వీరితోనే నాట్లు వేయిస్తున్నారు. స్థానిక కూలీలకు వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో కలకత్తా రాష్ట్రానికి చెందిన కూలీలపైనే దాళ్వా వేసే రైతులు ఆధారపడుతున్నారు. కూలీలను కొలకత్త నుంచి రప్పించేందుకు కమీషన్‌దారులకు గిట్టుబాటుగా ఉంది. వీరిని రప్పించేందుకు ఒక్కొక్క కూలి దగ్గర నుంచి వారికి ఇచ్చే వేతనంలో కమీషన్ తీసుకుంటున్నారు. రోజుకి ఎనిమిది గంటలకుపైగా పొలాల్లోనే పనులు చేస్తుండటం గమనార్హం. వంటా వార్పు అంతా పొలాల్లోనే జరుగుతుంటుంది. పది మంది కూలీలు ప్రతీరోజూ ఐదు ఎకరాల్లో నాట్లు వేస్తున్నారు. నారు తీయడం, జారవేయడం, నాట్లు వేయడం అంతా కూలీల పనే. అదే ఈ ప్రాంతవాసులు చేసేందుకు విడివిడిగా కూలీలను పెట్టుకోవాల్సి వస్తుంది. వీరికి కాంట్రాక్టు విధానంలో పనులు అప్పచెప్పడం వలన వారే అన్ని పనులు చేస్తున్నారని రైతులు అంటున్నారు. మొత్తం మీద ఈ కూలీల వలన తమకు ఉపయోగంగా ఉందని రైతులు పేర్కొంటున్నారు. కలకత్తాలోని 24 పర్గణ జిల్లాకు చెందిన బ్రింజివాడి గ్రామానికి చెందిన కూలీలు ఈ ప్రాంతంలో పనుల కోసం వచ్చినట్టు కూలీలకు నాయకత్వం వహిస్తున్న అరవింద్ బొప్ప తెలిపారు. తాము పనులు పూర్తయిన తరువాత ఇంటికి వెళ్తామని, అప్పటివరకు వెళ్ళమని అన్నారు. రెండు నెలలపాటు పనులు ఉంటాయని వీరు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పనిచేయడం వలన తమకు గిట్టుబాటు వేతనం వస్తుందని వీరు పేర్కొన్నారు.

కల్వర్టు పనుల పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి : సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం తొస్సిపూడి లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీ కల్వర్టు పనులు ఎమ్మెల్యే సత్తి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (కెపిఆర్ సత్తిబాబు), బొద్దు ముత్యాలరావు తదితరులు ఉన్నారు.